సూర్య
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 16 ఫిబ్రవరి 2024 | పేజీలు 8

ఒకే రోజు ఏడు వాహనాలపై దర్శనమివ్వనున్న

# ఏడుకొండలవాడు



**తిరుమల, మేజర్ న్యూస్**

సప్తగిరులపై రథసప్తమిని పురస్కరించుకొని నేడు (శుక్రవారం) ఒకే రోజు ఏడు వాహనాలపై ఏడుకొండలవాడు దర్శనమివ్వనున్నారు. మాఘమాసంలో వచ్చే సప్తమితిథి ఎంతో పవిత్రమైనది. ఈ రోజు దేవదేవుడు వెంకటేశ్వరస్వామి ఉదయం 5.30 నుండి రాత్రి రాత్రి తొమ్మిది గంటల వరకు ఏడు వాహనాలపై ఆయన భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం 5.30గంటలకు సూర్యవాహనం పై ఊరేగుతూ 8గంటల వరకు దర్శనమివ్వనున్నారు. ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు చిన్నశేషవాహనంపై, 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం,మధ్యాహ్నం 1గంట నుండి 2 గంటల వరకు హనుమంత వాహనం, 2 గంటల నుండి 3 గంటల వరకు చక్రస్నానం, సాయంత్రం 4గంటల నుండి 5 గంటల వరకు కల్పవృక్షవాహనం,6గంటల నుండి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం,8గంటల నుండి 9 గంటల వరకు చంద్రప్రభవాహనంపై అధిరోహించిన విహరించనున్నారు.

# వలంటీర్లు నిజమైన ప్రజా సేవకులు

**మన రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థకు పెద్ద పీట వేశారు**

**జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి**

**తిరుపతి జిల్లా లోని 691 గ్రామ వార్డు సచివాలయాల్లోని**

**11875 మంది వలంటీర్ లకు పురస్కారాలు: జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ షా**



మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు చేరుస్తున్న వాలంటీర్లు నిజమైన ప్రజా సేవకులు అని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకు తెచ్చి సుపరిపాలన అందిస్తోందని జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం వరుసగా నాలుగో సంవత్సరం వాలంటీర్ లకు అభినందన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుండి ప్రారంభించగా వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం వీక్షించే విధంగా స్థానిక తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయగా జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ, స్థానిక ఎంపీ గురుమూర్తి సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలోని వాలంటీర్ల సన్మాన కార్యకమంలో పాల్గొన్నారు.ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పేదవాడికి సేవ చేస్తే దేవుడికి చేసినట్లే అని నమ్మి ప్రజా సేవ చేయాలని తపిస్తున్న వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల ముంగిటకు వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు ద్వారా చాలా చక్కగా అందుతున్నాయని అన్నారు.

మిగతా 2లో

రూ.14.50 కోట్లతో

# అభివృద్ధి పనులు ప్రారంభం

- సోలార్ పవర్ ప్లాంట్ తో మున్సిపాలిటీకి ఏటా రూ.1.20 కోట్లు ఆదా
- ఈ ప్రాజెక్టు ద్వారా మరో 30 ఏళ్లు సేవలు అందిస్తాం
- అన్ని మున్సిపాలిటీల్లోనూ విస్తరించేలా కృషి : మంత్రి పెద్దిరెడ్డి

**పుంగనూరు - మేజర్ న్యూస్**





సోలార్ పవర్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

పట్టణం మండలంలోని వివిధ ప్రాంతాలలో రూ.14.50 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, ట్రాన్స్కో ఏస్ఈ కృష్ణారెడ్డి తో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు. నియోజకవర్గంలో రైతులకు విద్యుత్ శాఖ ద్వారా సమస్యలు నివారణ కోసం కపాడం మిట్టపల్లిలో టి అండ్ డి రూ.1.47 కోట్ల నిధులతో నిర్మించిన ట్రాన్స్ఫార్మర్ రిపేరు సెంటర్ (విద్యుత్ నియంత్రికల మరమ్మత్తుల) కేంద్రంను మంత్రి ప్రారంభించారు. ఆరడుగుంట, గోపిశెట్టి పల్లెలో పి ఎఫ్ సి నిధులు రూ.6.44 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ లను ప్రారంభించారు. పట్టణంలోని సమ్మర్ స్టోరేజ్ వద్ద రూ.5.90 కోట్లతో ఒక మెగావాట్ సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్ ను ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు శాంతినగర్లో గృహాల మీద వెళుతున్న 33 కెవి విద్యుత్ లైను మార్పు చేసేందుకు మంత్రి భూమి పూజ చేశారు.

**గుడిని పట్టించుకోని వారు నియోజకవర్గాన్ని ఉద్ధరిస్తారా**

ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి

5లో..



**వలంటీర్లకు రూ 13.63 కోట్ల నగదు పురస్కారాలు**

కలెక్టర్ సగిలి షణ్మోహన్

8లో..




చిత్తూరు బరిపై

# జనసేన గురి



**బరిలో దిగేందుకు సిద్ధమవుతున్న ముగ్గురు నేతలు...టిడిపి నుంచి మరో ఇద్దరు ఆశావహులు.**

**చిత్ర, విచిత్రాలుగా చిత్తూరు రాజకీయం**

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**

ఉమ్మడి చిత్తూరు జిల్లా లో తిరుపతి, చిత్తూరు, మదనపల్లె నియోజకవర్గాల నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తా ఏమిటో చాటుకోవాలన్న తలంపుతో జనసేన పార్టీ ఉంది. తిరుపతి జిల్లా, తిరుపతి పార్లమెంటు కేంద్రమైన తిరుపతి అసెంబ్లీపై ప్రధానంగా ఆపార్టీ నేతలు గురి పెట్టారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రధానంగా 3 స్థానాలు జనసేనకు కేటాయించాలని టిడిపిని కోరినట్లు సమాచారం.ఈ నేపథ్యంలో తిరుపతి, చిత్తూరు అసెంబ్లీలపై గట్టిగా దృష్టిపెట్టారు. ఈ రెండు నియోజకవర్గాల్లో కూడా జనసేన ,టీడీపీలకు సామాజిక అంశాలే కాకుండా బీసీ ఓటర్లు కలిసి వచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. జిల్లాలో మూడు సీట్లు కేటాయిస్తే రెండు చోట్ల పొత్తులో జనసేనకు కేటాయింపచేసుకునేందుకు గట్టిగా పట్టుపట్టి అవకాశాలు కనిపిస్తున్నాయి .దీంతో చిత్తూరు, తిరుపతి నుంచి టిడిపి పోటీ చేస్తుందా !జనసేనకు కేటాయిస్తుందా !అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది

మిగతా 2లో

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎస్.షన్మోహన్

**శాంతిపురం మేజర్ న్యూస్**

ఈనెల 26వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుప్పం పర్యటనకు విచ్చేస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి పర్యటన ఖరారైన నేపథ్యంలో శాంతిపురం మండలం మఠం గ్రామం వద్ద బహిరంగ సభ స్థలాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తో కలిసి జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ గురువారం పరిశీలించారు

మిగతా 2లో



మొదటిపేజీతరువాయి....

### రూ.14.50 కోట్లతో

# అభివృద్ధి పనులు ప్రారంభం

**పుంగనూరు, మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయడం ద్వారా మున్సిపాలిటీకి ఏటా రూ.1.2 కోట్లు కరెంటు బిల్లు ఆదా అవుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా మరో 30 ఏళ్ల పాటు పట్టణానికి నాణ్యమైన విద్యుత్ ను అందించడం జరుగుతుందన్నారు. ఇదే తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలకు విస్తరించేలా కృషి చేస్తామన్నారు. గతంలో ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పుంగనూరులో ఏర్పాటు చేయడం అభినందనీయమని మంత్రికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సమ్మర్ స్టోరేజ్ ను మంత్రి పరిశీలించి నీటిమట్టంపై ఆరా తీశారు. తర్వాత ఐదు మందికి రూ.3.98 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని పెంచి పర్యావరణాన్ని పరిరక్షిద్దామంటూ మంత్రి సూచించారు. సోలార్ పవర్ ప్లాంట్ ను ప్రారంభించిన అనంతరం మొక్కలు నాటి నీరు పోశారు. ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో చెట్లను పెంచాలన్నారు. చెట్ల వలన స్వచ్ఛమైన గాలితో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేందుకు వీలు ఉంటుందన్నారు. సకాలంలో వర్షాలు కూడా సమృద్ధిగా కురుస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి కమిషనర్ నరసింహ ప్రసాద్ పికేఎం హుడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ రాష్ట్ర జానపద కళల సంస్థ కొండవీటి నాగభూషణం జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము మండల సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు జంగారెడ్డి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు జింక వెంకట చలపతి చైర్మన్ అలీ భాష బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి, డైరెక్టర్ శివప్రసాద్, సిజిఎం చలపతి, ట్రాన్స్కో ఈ ఈ శ్రీనివాస్ మూర్తి మహేష్ రెడ్డి తహసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి ఎంపీడీవో ముని రెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎస్.షన్మోహన్

. హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను విడుదల చేసి కుప్పం నియోజకవర్గంలో తాగు, సాగు నీటి కోసం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు దీంతోపాటు ఉన్న చెరువుల అనుసంధానం చేసి వాటికి కూడా నీటిని వదిలి వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేయడం ప్రధాన అంశం కాగా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన వారిలో రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి,శాంతిపురం మండల జడ్పీటిసి సభ్యులు శ్రీనివాసులు, ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి, అధికారులు,మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## జంగం కులస్తులంతా ఐక్యత కావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా వున్న జంగమ కులస్థులందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ రాజకీయ గుర్తింపుతో పాటు తమ హక్కులు సాధించుకోవాల్సిన అవసరం ఉందని జంగం దేవర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.రామబ్రహ్మం, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ బాజ్జీ, తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జంగమ కులవృత్తికి తగిన ప్రాధాన్యత లేక ఆదరణ కరువైందన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఉన్న జంగం కులస్థులను చైతన్య పరచడానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన చేపట్టేందుకు ఆయా నియోజకవర్గాల కన్వీనర్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి దేవస్థానాల్లో జంగం కులస్తులకు సముచిత ప్రాధాన్యమిచ్చి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం సాంబశివరావు, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్గా వి.చంద్రశేఖర్ ను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జంగం దేవర సంక్షేమ సంఘం కన్వీనర్లు పాల్గొన్నారు.



### శ్రీవాణి ట్రస్టు ద్వారా నిర్మించిన ఆలయాల్లో సామాజిక తనిఖీ

# గ్రామాల్లో వెల్లివిరుస్తున్న ఆనందోత్సవాలు



### టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**...టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టు(శ్రీవాణి) నిధులతో ఇటీవల కొన్ని జిల్లాల్లో నిర్మించిన ఆలయాల్లో సామాజిక తనిఖీ నిర్వహించామని, ఆయా గ్రామాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గురువారం ఆలయాల నిర్మాణంపై ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్టు ద్వారా సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మత్స్యకార, గిరిజన, వెనుకబడిన తరగతులు ఉన్న ప్రాంతాల్లో 320 ఆలయాల నిర్మాణం పూర్తయిందన్నారు. ఇందుకోసం దాదాపు రూ.26 కోట్లు వ్యయం చేసినట్లు చెప్పారు. భారత ప్రభుత్వంచే ఏర్పాటైన చట్టబద్ధమైన వ్యవస్థ ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో నమోదైన ప్రముఖ చార్టెర్డ్ అకౌంటెంట్ సంస్థల ద్వారా సామాజిక తనిఖీ చేయించినట్టు తెలిపారు. ఈ సంస్థలు 50 ప్రశ్నలతో ప్రశ్నావళి రూపొందించి అన్ని ఆలయాల పరిసర ప్రాంతాల ప్రజల నుండి అభిప్రాయ సేకరణ చేపట్టాయన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిశీలించగా, ఆలయాల నిర్మాణం వారికి ఆనందం కలిగించిందని, క్రమం తప్పకుండా ఆలయాలకు వెళ్లి పూజలు, భజనలు, ఉత్సవాలు నిర్వహిస్తూ హిందూ ధర్మ ప్రచారానికి దోహదపడుతున్నారని తెలిసిందని వివరించారు. ఆయా గ్రామాల్లో ఆలయాలు నిర్మించిన తర్వాత దివ్యానుభూతి కలిగిందని గ్రామస్తులు తమ అభిప్రాయాలను తెలియజేశారని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో మత మార్పిడులు దాదాపుగా ఆగిపోయాయని స్పష్టమైందని తెలిపారు. ఆలయాల నిర్మాణం ద్వారా మత్స్యకార, గిరిజన, వెనకబడిన ప్రాంతాల్లో హిందూ ధర్మ ప్రచారం చేయడం టీటీడీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుం దన్నారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఎఫ్ఏసిఏఓ బాలాజి, డిఎల్వో వీర్రాజు, సీఏవో శేషశైలేంద్ర, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి రాజగోపాల్ పాల్గొన్నారు

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్**

న్యూస్...బంజారాల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను తిరుపతిలోని శ్రీస్వామి హాథిరాంజి మఠంలో రాష్ట్ర బంజారా నాయకులు మూడే హరి చౌహన్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మఠం డిప్యూటీ కలెక్టర్, ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు జయంతి వేడుకల్లో పాల్గొని సంత్ సేవాలాల్ మహారాజ్ కు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా హరి చౌహన్ నాయక్ మాట్లాడుతూ బంజారాలకు ఆరాధ్య దైవంగా నమ్మే సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు రోజుగా ప్రకటించాలన్న బంజారాల విజ్ఞప్తిని సీఎం జగన్ పరిశీలించి సెలవుదినంగా ప్రకటించి అధికారిక ఉత్తర్వులు ఇచ్చారన్నారు. అనంతపురం జిల్లాలోని సంతు సేవాలాల్ మహారాజ్ సేవగడ్ వద్ద రాష్ట్ర బంజారా సంఘాల నాయకత్వంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు.

## టమోటా యాజమాన్యంపై అవగాహన సదస్సు




**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం చౌడేపల్లి దొరబావి తోట కేంద్రం నందు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో టమోటా రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు టమాట సాగుపై యాజమాన్య పద్ధతులు కచ్చితంగా పాటించినప్పుడే మంచి దిగుబడి సాధ్యమవుతుందన్నారు. ఐఐ హెచ్ ఆర్ బెంగళూరు వ్యవసాయ శాస్త్రజ్ఞులు వెంకటరమణప్ప, శ్రీధర్ మాట్లాడుతూ టమాటాకు ఆశించే తెగుళ్ల నివారణ రసాయన మందులు సేంద్రియ ఎరువులు తదితర విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. టమోటా పంట సాగుపై అమూల్యమైన సందేశాలను రైతులకు కరపత్రాల ద్వారా వివరించారు. భూ యాజమాన్య పద్ధతులను సేంద్రియ ఎరువుల ఆవశ్యకతను తెలియజేశారు. రసాయన ఎరువుల వాడకాలను మోతాదులను వివిధ రకాలు ప్రదర్శించే కంపెనీల స్టాల్స్ రైతులను ఆకట్టుకున్నాయి. వంద లాది రైతులు అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చౌడే పల్లి ఉద్యానవన శాఖ అధికారిని సంతోషి కుమారి,పుంగనూరు అధికారులు వరప్రసాద్, వీకోట అధికారిని లక్ష్మీ ప్రసన్న, నియోజకవర్గ రైతులు పాల్గొన్నారు.

మొదటిపేజీతరువాయి....

# చిత్తూరు బరిపై జనసేన గురి

**చిత్తూరు నుంచి ముగ్గురు నేతలు**..జిల్లాలో ప్రధానమైన అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకటైన తిరుపతి అసెంబ్లీ నుండి టిడిపి -జనసేన పొత్తులో పోటీ చేసేందుకు ఇద్దరు నాయకులు సిద్ధమవుతున్నారు. వీరిలో ఎవరికి టికెట్ కేటాయించినా బరిలో దిగేందుకు అవసరమైన కార్యాచరణలో ఎవరికి వారు ఉన్నారు. అయితే అటు పవన్, ఇటు చిరంజీవికి అత్యంత సన్నిహితంగా, కుటుంబం తో కలసి మెలసి ఉంటున్న ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తిరుపతి నుంచి పోటీకి సిద్ధమవుతున్నట్లు సంకేతాలు ఇచ్చారు .దీంతో ఈయన పేరు బాగా వినిపిస్తోంది .ఈయనతో పాటు యువ నేత జనసేన పార్టీ నుండి పోటీ చేసేందుకు కార్యాచరణలో ఉన్నారు. ఆయన ఇప్పటికె చిత్తూరు జిల్లా అంతటా పర్యటిస్తూ... పలు కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు . టిడిపి -జనసేన పొత్తులో తిరుపతి జనసేనకు కేటాయిస్తే వీరిలో ఒకరు అభ్యర్థిగా పోటచేందుకు అవకాశం ఉంది .పార్టీల పరంగాను ,వీరి పరంగాను కూడా సామాజిక అంశాలు కలిసి వచ్చే అవకాశం ఉండడంతో తిరుపతి పై జనసేన ప్రత్యేక గురి పెట్టింది.దీంతో పాటు బలిజ, కాపు, వెలమ, కమ్మ, సామాజిక వర్గం ఎక్కువగా వున్న చిత్తూరు నుంచి జనసేన తరపున మాజీ ఎం ఎల్ ఏ మనోహర్, మరో సీనియర్ నేత దొర బాబు సైతం ఇలాంటి అంచనాలే ఉండడంతో అక్కడ కూడా జనసేన పోటీ చేయాలన్న తలంపుతో నేతలు న్నారు.అయితే మూడు చోట్ల టిక్కెట్ కేటాయించే అవకాశాలు తక్కువగా కనిపిం చనుండడంతో జనసేన నాయకులు తిరుపతి, చిత్తూరు పై గట్టిగా పట్టు బడతారా !లేక తిరుపతి పైనే దృష్టి పెడతారా! అన్న అంశంగా చర్చనీయాంశంగా మారింది. కాకపోతే ఇప్పటివరకు ఉన్న పరిస్థితుల దృష్ట్యా చూస్తే తిరుపతి పైనే ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తోంది.

**టిడిపి నుంచి ఆశిస్తున్న ముగ్గురు** ...తిరుపతి, చిత్తూరు అసెంబ్లీ టికెట్ కోసం జనసేన గట్టిగా గురిపెట్టిన నేపథ్యంలో అక్కడి నుండి టిడిపి పార్టీ టికెట్ కోసం ఇద్దరు సీనియర్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కడి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ,మాజీ ఎమ్మెల్సీ దొర బాబు టికెట్ రేసులో ఉన్నారు. ఈయనతో పాటు ప్రస్తుత తెలుగు దేశం పార్టీ నేత ఒకరు తీవ్ర ప్రయత్నంలో ఉన్నారు. వీరు ముందు నుంచి టిక్కెట్ ఆశిస్తుండగా తాజాగా మరో నేత తెరపైకి వచ్చారు. దీంతో రేసులో ముగ్గురు టిడిపి నేతలు ఉండగా చిత్తూరు నియోజకవర్గం పొత్తులో తమకు కేటాయింప చేసుకోవాలన్న గట్టి తలంపుతో జనసేన ఉండడంతో తిరుపతి అసెంబ్లీ రాజకీయం టిడిపి జనసేన మధ్య రసకందాయకంగా మారింది.

## వలంటీర్లు నిజమైన ప్రజా సేవకులు

విద్యే అన్నింటికీ మూలం అని అన్నారు. కోటీశ్వరుడు వారి పిల్లలను ఇంగ్లీష్ మీడియం లో చదివించి మంచి విద్య అందించాలని చూస్తారో, అలాగే పేద ప్రజల పిల్లలకు కూడా ఇంగ్లీష్ మీడియం విద్య ప్రభుత్వ పాఠశాలలలో అమలుతో నాణ్యమైన విద్య అందిస్తూ వారు దేశ విదేశాల్లో రాణించేలా వారికి అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాల అమలుతో మంచి చేకూర్చడం జరుగుతోందని అన్నారు. అవినీతి మచ్చ లేకుండా ప్రజలకు సేవలను అందిస్తున్న వాలంటీర్లకు ధన్యవాదాలు అని అన్నారు. రాష్ట్రంలో నేడు 2,55,464 మంది సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులను అందుకుంటున్నారని వాలంటీర్ ల పని తీరుకు ఇది నిదర్శనంగా భావించి హితోదిక పారితోషకంగా ప్రతిభ కనపరచిన సేవా వజ్రలకు రూ. 45 వేలు, సేవారత్నాలకు రూ.30 వేలు, సేవామిత్ర లకు రూ. 15 వేలు తో పాటు మెడల్, బ్యాడ్జ్, ప్రశంసా పత్రం, శాలువాతో సన్మానాలు చేస్తున్నారని, వాలంటీర్ లు మరింత సేవలందించేలా ఉండాలని ఆశిస్తున్నానని అన్నారు.జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్న వాలంటీర్లకు నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్మానం చేయడం జరిగిందని, మన తిరుపతి జిల్లాలో సేవ వజ్ర 37 మందికి అలాగే ఎంపిక చేయబడిన టెస్టిమోనియల్స్ 48 మందికి, సేవ రత్న 216 మందికి, సేవ మిత్ర 11413 మందికి వెరసి మొత్తం 11666 మంది అభినందన పురస్కారాలు అందనున్నాయని తెలిపారు.

ఎంపీ మాట్లాడుతూ వాలంటీర్లు ప్రజలకు ఎంతో చేరువగా ఉంటూ వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు అని అన్నారు. కోవిడ్, తుఫాన్ తదితర ప్రకృతి వైపరీత్యాల లో వాలంటీర్లు సేవలు వెల కట్టలేనివని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర లుగా సన్మానిస్తూ నగదు పురస్కారాలు అందించడం సంతోషం గా ఉందని తెలిపారు. .జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారిని వివరిస్తూ సేవ రత్న లుగా ఎంపికైన వాలంటీర్లు కు మరియు సేవా మిత్ర లుగా ఎంపైన వాలంటీర్లకు పురస్కారాలను మండల మరియు మున్సిపాలిటీ స్థానంలో గౌరవ ప్రజా ప్రతినిధుల ద్వార ఫిబ్రవరి 22వ తారీఖు వరకు ఎంపిక చేయబడ్డ రోజుల్లో అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీపై గెస్ట్ లెక్చర్



**తిరుపతి ఎడ్యుకేషన్ –రెవూన్యూ, మేజర్‌న్యూస్**:శ్రీపద్మావతి మ హిళా విశ్వవిద్యాలయం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఎం.ఫార్మసీ విద్యార్థులకు గురువారం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీలో త్రి డి ప్రింటింగ్ టెక్నాలజీపై గెస్ట్ లెక్చర్ నిర్వహి ం చారు. ముఖ్యఅతిథిగా రాజంపేట అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సై న్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి వెంకటేష్ పాల్గొని వి ద్యార్థులకు న వీన త్రీడీ ప్రింటింగ్ నైపుణ్యాలను అందించడానికి ఉపన్యాసం ఇచ్చారు. ఇందులో సుమారు 70 మం ది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.ఐపిటి హెచ్‌ఓడి ప్రొ.బి.శైలజ,స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం. విద్యావతి, డా. డి. సుజాత హాజరై, వి.వెంకటేష్ ప్రసంగం ప్రదర్శనను అభినందించారు.



## బీసీలకు అండ తెలుగుదేశం - గురుసాల

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్**:రాష్ట్రంలో బీసీల పక్షాన అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్‌అన్నారు. గురువారం కార్వేటి నగరంలో జరిగిన జయహో బీసీ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బీసీల వైపు అండగా నిలబడి వారి అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేసిందని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలోని బీసీలు అంతా సమిష్టిగా తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ థామస్ విజయానికి ప్రతి ఒక్కరు సైనికుల్లాగా పనిచేయాలన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

### ఒక వ్యక్తి అరెస్ట్...ఒక కారు సీజ్

**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్:**

ఆక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యంను స్వాధీనం చేసుకొని నిందితుని అదుపులోకి తీసుకున్నట్లు చిత్తూరు రెం డవ పట్టణ సీఐ ఉలసయ్య తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా రాబడిన రహస్య సమా చారం మేరకు చిత్తూరు పలమనేరు రోడ్డు ఇరువ రం జంక్షన్ సమీపం లోని బాలత్రిపుర సుందరి దేవ స్థానం వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తు న్నమ న్నారు . అతివేగంగా వస్తున్న కారును ఆపి తనికీ చేయగా అందులో ముప్పై వేల రూపాయల కర్ణాటక మద్యం ఉండడం తో అతనిని అదుపులోకి తీసుకుని విచారిం చమన్నారు. తన పేరు జగదీష్, వయస్సు 33 సం.లు, తండ్రి కృష్ణన్ తమిళనాడు రాష్ట్రం పళయవూర్ గ్రామం,పచూర్ పోస్ట్, నాట్రాంపల్లి తాలూకా, తిరుపత్తూరు జిల్లా అని పరారీలో ఉన్న వారు పాండ్యా,లడ్డు చిత్తూరు నగరనికిచెందిన వాని చందు తమిళనాడు రాష్ట్రం కు చెందిన వారని తెలిపారన్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తిని కో ర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలిస్తామని, ప

### తెలుగుదేశం పార్టీ ఒక అవకాశం ఇస్తే

# నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా



**కార్వేటినగరం( మేజర్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ థామస్ ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా గంగాధర నెల్లూరు నియోజవర్గం ఇంచార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగాపలువులు నాయకులు మాట్లాడుతూనాలుగున్నర సంవత్సర కాలం లోవైసీపీ ప్రభుత్వం పరిపాలనలో బీసీ సామాజిక వర్గ ప్రజలపై జరుగుతున్న అన్యాయాలు, దాడులపై వివిధ బీసీ కుల సంఘాలు, ప్రసంగించారు. వైద్య వృత్తిలో 70000 మం ది పైగా సంతానం కలిగించిన డాక్ట ర్, నియోజకవర్గంలో 10,000 మందికి సంతాన భాగ్యం కలి గించారు. నియోజకవర్గంలో ఒక్కసారి అవకాశం ఇస్తే నిరు ద్యోగ సమస్యను పూర్తిగా నిర్మూలించి, పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్య ధిక ఓట్లు వేసి గెలిపించి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అ యితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుం దన్నారు. నియోజక వర్గం లో నిరుద్యోగ సంస్థ నిర్మూలిస్తామన్నారు. ఈ సమావేశానికి హాజరైన నాయకులకు ప్రతినిధులందరికీ ఘనంగా సన్మాని ంచారు, నియోజవర్గ సభ్యులు రవి ప్రకాష్, జిల్లా పార్లమెంటు కార్యదర్శి కోదండ యాదవ్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి ప్రస ంగించారు.ఈ కార్యక్రమంలో, శ్రీధర్ యాదవ్ ,చెంగల్రా యాదవ్, రవి యా దవ్ , జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ యా దవ్, మోహన్, జనార్ధన్ రాజు, మం డల కార్యదర్శి రాజేందర్ రెడ్డి, త్యాగ రాజు నౌషాద్, కుమార్, ప్రసాద్, సుబ్రమణ్య రాజు, హేమంత్ రెడ్డి, గణేష్ రాజు, బీగల్ రమేష్, చంగల్ రాయులు, గుండయ్య, వివిధ మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా వసంత పంచమి వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో గురువారం వసంత పంచమి వేడుకలువైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి పాల్గొని విద్యార్థులతో కలిసి సరస్వతి దేవి పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ టీటీడీ విద్యాసంస్థల్లో పాఠ్య కార్యకలాపాలతో పాటు విద్యార్థుల్లో చదువు, సృజనాత్మక, నైతికత, భక్తిచింతన పెంపొందించేందుకు ప్రతి పండుగ పరమార్థాన్ని తెలియజేస్తూ వసంత పంచమిని నిర్వహిస్తున్నామన్నారు. అజ్ఞాన తిమిరాంధకారాన్ని దూరం చేసి విజ్ఞాన కాంతి కిరణ పుంజాన్ని వెదజల్లే దేవత సరస్వతి దేవి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకా ంక్షించారు. మేధ, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫు రణ శక్తులస్వరూపమే శారదాదేవి అని, వసంత పంచమి విశిష్టత సోదాహ రణంగా వివరి ం చా రు.అనంతరం వి ద్యార్థినులతో సరస్వతి దేవి శ్లోకాలు పఠిం చారు. అధ్యాపకులు సరస్వతి దేవి విశి ష్టత తెలియజేస్తూ ఇతిహాసాలు రచి ం చిన వ్యాస వాల్మీకాదులు కూడా ఈ తల్లి అనుగ్రహంతోనే వేద విభజన చే యడం పురాణాలు గ్రంథాలు కావ్యాలు రచించడం జరిగిందన్నారు. సమస్త ని రులకు, చదువు, కలలు, శాస్త్రాలు, వృ త్తులు, మేధస్సు, వాగ్బుద్ధి అన్నింటికీ స ర స్వతి దేవత మూలమని కూలంకషంగా తెలియజేశారు.కళాశాల విద్యా ర్థులు పాల్గొన్నారు.



### నేడు వేణుగోపాలస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగర్ లో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో రథసప్తమి సందర్భంగా శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు ఉత్సవమూర్తులు పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించడం జరుగుతు ందని భక్తుల అధిక సంఖ్యలో హాజరై స్వామి కృప పాత్రులు కావాలని ఆలయ అధికారి సురేష్ కుమార్ ప్రకటన తెలిపారు.

# నేటి సమ్మెను జయప్రదం చేయండి...ఏఐటీయూసీ

### గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని స్కూటర్ ర్యాలీ



**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)...** పారిశ్రామిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలి అని అన్నీ కార్మిక సంఘాలు రైతు సంఘాల సమన్వయ సమితి ఇచ్చిన పిలుపు మేరకు గురువారం తిరుపతి పట్టణంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణల జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీకి ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి అధ్యక్షత వహించారు. స్కూటర్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ పంచముఖ ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి చిన్న బజారు వీధి, పాత మెటర్నిటీ హాస్పిటల్ ,భవాని నగర్ సర్కిల్ వివి మహల్ క్రాస్, పాత మున్సిపల్ కార్యాలయం,నాలుగు కాళ్ల మండపం,రైల్వే స్టేషన్ ,కర్నాల వీధి, రాయల చెరువు రోడ్డు ,బైరాగి పట్టెడ మీదుగా సిపిఐ కార్యాలయం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రం లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ముఖ్యంగా నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయినప్పటినుండి లాభసాటిగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్ట పరచాలని కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచాలని, ఉపాధి హామీ రోజువారీ కూలీ 600 రూపాయలు ఉండాలని, పని దినాలు 200 రోజులు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు శివారెడ్డి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ శ్రీరాములు సిహెచ్ శివ కుమార్ ఎన్ శివ గోవిందస్వామి నగర నాయకులు శ్రీనివాసులు ఎల్ కె నాయుడు రైల్వే బాలా ప్రమీల రాము పద్మనాభ రెడ్డి బండి చలపతి కత్తి రవి రామకృష్ణ నవీన్ రవి రాము బైరాగి పెట్టెడ శ్రీనివాసులు మునిశేఖర్ మరియు ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు 100 స్కూటర్ల వరకు ఈ ర్యాలీలో పాల్గొన్నాయి

## మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కుప్పం, మేజర్‌న్యూస్:**కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని కొత్తపేట దొమ్మర వీధిలో ఉండు వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం, టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు. చంద్రబాబు నాయుడు తరపున మట్టి ఖర్చుగాను 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట యూనిట్ ఇంచార్జ్ అప్పు ముఖేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపీనాథ్, సమన్యాయ కమిటీ సభ్యులు కన్నన్ ,14వార్డ్ అధ్యక్షులు మురళి, డాక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జార్ఖండ్ గవర్నర్‌కు ఘన సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**జార్ఖండ్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ను జిల్లా బిజెపి సంస్కృతి విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఘనంగా సత్కరించారు. గురువారం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి దర్శనానికి విచ్చేసిన గవర్నర్‌కు ఆలయం వద్ద ఘన స్వాగతం పలికారు. దర్శన అనంతరం ఆలయం వెలుపల అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి శాలువుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రభాకర్ నాయుడు, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మనీ,ఆలయ ఏఈ ఓ రమేష్, సూపండెంట్ మధు, ఏవీఎస్ఓ శైలేంద్ర బాబు అన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువా రం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహి ం చారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్న దాన కార్యక్రమం నిర్వహి ంచారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని సన్నిధి వీధుల్లో ఊరేగించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్య దర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవిరెడ్డి,కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీమంత్రి కుతూహలమ్మ సేవలు మరువలేనివి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ గుమ్మడి కుతూహలమ్మ సేవలు మరువలేవని తనయుడు హరికృష్ణ అన్నారు. గురువారం మండలంలోని పచ్చికాపలం సెంటర్లో కూతూహలమ్మ మొదటి వర్ధంతిని పురస్కరించుకొని మాట్లాడారు. డాక్టర్ కుతూహలమ్మ మంత్రిగా, శాసన సభ్యురాలుగా రాష్ట్రం తో పాటు చిత్తూరు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించారని, ఆమె సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు. డాక్టర్ కుతూహలమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## మా ఆయనను ఆశీర్వదించండి

**బొజ్జల రిషిత రెడ్డి**



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి మా ఆయన బొజ్జల సుదీర్ రెడ్డిని ఆశీర్వదించాలని బొజ్జల రిషిత రెడ్డి కోరారు. గురువారం తిమ్మవరం, అమ్మచెరువు, పాత గుంట, మంగళ గుంట గ్రామాల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి మా ఆయన బొజ్జల సుదీర్ రెడ్డిని అశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధి జరిగిందో మీకు తెలుసని, రాబోయే ఎన్నికల్లో నా భర్తను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఎంటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కామేష్ యాద వ్, క్లస్టర్ ఇంచార్జి రంగినేని చెంచయ్య నాయుడు,పాపిరెడ్డి,ఈశ్వర్ రెడ్డి,యూనిట్ ఇంచార్జి కృష్ణ రెడ్డి,వెంకట్ రెడ్డి, గున్నయ్య, వెంకటకృషయ్య, కిషోర్, వెంకటేష్ యాదవ్, రమేష్ నాయుడు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు

## 17 నుండి 23వ తేదీ వరకు శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాలు



**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)..** రుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 17 నుండి 23వ తేదీ వరకు తెప్పోత్సవాలు జరుగనున్నాయి. ఏడు రోజుల పాటు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు స్వామివారు దేవేరులతో కలిసి శ్రీ గోవిందరాజ పుష్కరిణిలో తెప్పలపై విహరిస్తారు. ఆ తరువాత ఆలయ మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు. ఫిబ్రవరి 17న శ్రీ కోదండరా మస్వామివారు, 18న శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ పార్థసారథిస్వామివారు, 19న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు, 20న ఆండాళ్ అమ్మవారితో కలిసి శ్రీకృష్ణస్వామివారు, 21, 22, 23వ తేదీల్లో శ్రీ గోవిందరాజస్వామివారు తెప్పలపై భక్తులకు కనువిందు చేయనున్నారు. చివరి రోజు తెప్పోత్సవం అనంతరం ఎదురు ఆంజనేయస్వామివారి సన్నిధికి స్వామివారు వేంచేపు చేస్తారు.

## రూ.17కోట్ల నీటి బిల్లులు మంజూరు చేసిన ప్రభుత్వం

**కుప్పం, మేజర్‌న్యూస్:**కుప్పం ఎమ్మెల్సీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ భరత్ మాట్లాడారు. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసిన వారికి బిల్లులు మంజూరు చేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డికి, మంత్రి పెద్దిరెడ్డికి విన్నవించగానే 17 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

### తుమ్మలగుంటలో..

# రథసప్తమి వేడులకు సర్వం సిద్దం..!

**ఏడు వాహనాలపై ఊరేగనున్న కల్యాణ వెంకన్న... చక్రస్నానంకు సిద్ధమైన పుష్కరిణి**

**ప్రత్యేక పుష్పాలంకరణతో స్వామి వారి దర్శనం**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంటలో ఈ నెల 16వ తేదీ శుక్రవారం రథ సప్తమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సర్వం సిద్ధం చేశారు. ఏడు వాహనాలపై విహరించే స్వామి వారి రథసప్తమి వేడుకలను మినీ బ్రహ్మోత్సవాలుగా పిలవడం పరిపాటి. సూర్య జయంతి పర్వదినాన శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి వారు సప్త వాహనాలపై ఊరేగుతూ భక్తులను కటాక్షిస్తారు. ఇప్పటికే ఆలయంతో పాటు పుష్కరణి పరిసరాలను శుభ్రం చేసిన ఆలయ సిబ్బంది ప్రత్యేక పుష్పాలతో గర్భాలయాన్ని ముస్తాబు చేశారు. శనివారం ఉదయం 5.30 గంటల నుంచే వాహన సేవలు ప్రారంభం అవుతుండటంతో అందుకు తగ్గ ఏర్పాట్లు అన్నీ పూర్తి చేశారు. వాహనసేవలు ఇలా..16 వ తేదీ శుక్రవారం ఉదయం 5.30 నుంచి 7.30 గంటల వరకు (సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు)- సూర్యప్రభ వాహనం, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు- చిన్నశేష వాహనం. 11గంటల నుంచి 12 గంటల వరకు-గరుడవాహనం, మధ్యా హ్నం 1 గంటల నుంచి 2 గంటల వరకు- హనుమంత వాహనం. మధ్యాహ్నం 2 గంటలపైన - చక్రస్నానం. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు- కల్పవృక్ష వాహనం. సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు- సర్వ భూపాల వాహనం. రాత్రి 8 నుంచి 9 గంటల వరకు- చంద్రప్రభ వాహనంపై స్వామి వారు ఊరేగుతారు. ఇలా సప్త వాహనాలపై ఒక్క రోజు బ్రహ్మోత్సవంగా పిలవడే రథ సప్తమి వేడుకలను తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి భకులు పెద్ద సంఖ్యలో రానున్నడంతో అందుకు తగిన విధంగా భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు

## బోయకొండ గంగమ్మ వనంను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**చిత్తూరు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న బోయకొండ గంగమ్మ ఆలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బోయకొండ గంగమ్మ వనం ను రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ప్రారంభించారు.గురువారం మంత్రి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం అభివృద్ధిలో భాగంగా దర్శనానికై వచ్చే భక్తులకు మరింత ఆహ్లాదకర వాతావరణాన్ని, ఆధ్యాత్మిక శోభాను పెంపొందించడంలో భాగంగా అటవీ శాఖచే నూతనంగా ఏర్పాటు చేసిన బోయకొండ గంగమ్మ వనంను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, డి ఎఫ్ ఓ చైతన్య కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.వీరితో పాటు పికెఎం ఉడా ఛైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, బోయకొండ గంగమ్మ దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ నాగరాజ రెడ్డి,ఈఓ చంద్రమౌళి ఎంపిడిఓ వెంకటేష్,చౌడేపల్లి,పుంగనూరు ఎంపిపిలు రామమూర్తి, భాస్కర్ రెడ్డి,రాష్ట్ర పాల ఏకిరీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, వైకాపా మండల అధ్యక్షులు కూరపర్తి అంజిబాబు,సింగిల్ విండో ఛైర్మన్ రవి చంద్రారెడ్డి,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కళ్యాణ్ భరత్, సర్పంచ్ భరత్ వరుణ్, బోయకొండ సభ్యులు పవన్ కుమార్, యం.పి.టి.సి శ్రీరాములు,యస్సి సెల్ అధ్యక్షులు గోవిందయ్య, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికకు 32 మంది విజయం విద్యార్థులు ఎంపిక

### విద్యాసంస్థల అధినేత తేజో మూర్తి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**ప్రముఖ బహుళ జాతి సంస్థ అయిన గ్లోబల్ లాజిక్ ఫిబ్రవరి 10వ తేదీన స్థానిక మిట్టూరు నందు గల విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన ప్రాంగణ ఎంపిక యొక్క తుది ఫలితాలు గురువారం విడుదల చేశారు. అందులో తమ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 32 మంది ఎంపికయినట్లు ఆ సంస్థ అధినేత డా. తేజోమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు ఆన్లైన్ అసెస్మెంట్, గ్రూపు డిస్కషన్, హెచ్. ఆర్. రౌండ్ అండ్ ఆపరేషన్స్ రౌండ్ ప్రక్రియల ద్వారా నిర్వహించారని, ఎంపికయిన విద్యార్థులకు రూ.2,20,000 వార్షిక వేతనంగా అందిస్తుందని ఆయన తెలిపారు. ఎంపికయిన విద్యార్థిని విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారన్నారు.



ఎంపికైన విద్యార్థులతో సంస్థ సిబ్బంది

## పేదలకు అన్నదానం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్...**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ గుమ్మడి కుతుహులమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం రుయా ఆసుపత్రి వద్ద జెన్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నదానం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుతుహులమ్మ కుమారుడు వైఎస్ఆర్సిపి సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోట రాజేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జెన్ అకాడమి ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి తో కలిసి పేదలకు, రోగులకు సుమారు 2000 మందికి అన్నదానం చేశారు. ఈసందర్భంగా నూకతోట రాజేష్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల శ్రేయస్సుకు బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు కృషిచేసిన కుతుహులమ్మ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఆమె ఆశీస్సులతో సత్యవేడు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తానని చెప్పారు. పేదలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మంత్రి కత్తిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధిపురం సర్పంచ్ సెల్వం, సామాజిక కార్యకర్తలు చెవిరెడ్డి మున్నారెడ్డి, హర్ష, భూషన్, జెన్ అకాడమి కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, సూర్య చరణ్, అచ్యుతానంద, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగడానికే.. ఈ శిక్షణ తరగతులు

**దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ ఫర్జానా**



**తిరుపతి (అర్బన్) ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్)...**మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థికంగా ఎదగడానికి ఈ ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులు అని దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ ఫర్జానా తెలిపారు. గురువారం స్థానిక తిరుచానూరు రోడ్డులోని నందమూరి తారకరామారావు నైపుణ్యాభివృద్ధి మరియు మహిళా సాధికారత కేంద్రం (మహిళా ప్రాంగణం) నందు "ప్రధానమంత్రి విశ్వకర్మ టైలరింగ్ బ్యాచ్"ద్వారా ఉచిత శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికట్ల ప్రధానం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిశ్రమల మేనేజర్ ప్రతాప్ రెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జిల్లా అధికారి లోకనాథం లు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా వారి చేతుల మీదుగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కోర్సులు (ఎల్ఎంవి డ్రైవింగ్,బ్యూటీషియన్ మరియు టైలరింగ్) నూతన బ్యాచ్ మహిళలకు ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరికి ఘన స్వాగతం,,



రామచంద్రపురం,మేజర్ న్యూస్... నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా రేణిగుంట విమానాశ్రయా నికి చేరకున్న దగ్గుపాటి పురందేశ్వరికి గురువారం బిజెపి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఖాయం హరినాథ్ రెడ్డి ఘన స్వాగతం పలికారు ఆమెకు పుష్పగుచ్చం అందించి శాలవతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోలా ఆనంద్, బిజెపి నాయ కులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

## ఎ.అనురాధకు డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థిని ఎ.అనురాధకు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఆమె న్యాయ శాస్త్ర విభాగపు ఆచార్యులు ప్రొఫెసర్ డా. మాధురీ పరదేశి పర్యవేక్షణలో "ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఇన్ ఇండియా - విత్ స్పెషల్ రిఫరెన్స్ టూ పోక్సో ఆక్ట్ 2012: ఏ సోషియో లీగల్ స్టడీ" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని అనురాధ సమర్పించారు. అందుకు అనురాధకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు.

## ధర్మకర్తల మండలి అధ్యక్షులతో శ్రీకాళహస్తి దేవస్థానం నూతన ఈవో

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూర్ తారక శ్రీనివాసులని మర్యాదపూర్వం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం నూతనంగా ఈఓగా బాధితులు స్వీకరించిన సందర్భంగా నాగేశ్వరావు యాదవ్ మర్యాదపూర్వకంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుని తన ఛాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు శేష వస్త్రంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, మేకల సుధీర్, పసుపులేటి రామేశ్వరరావు, మరియు ఎన్జీవో సంఘం అధ్యక్షుడు చెంచు రత్నం యాదవ్, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ధర్మకర్తల మండల అధ్యక్షులతో శ్రీకాళహస్తి నూతన ఈవో నాగేశ్వరరావు

## సీమకు నికరజలాలిచ్చేవారికే మా మద్దతు

**- ప్రత్యేక రాయలసీమ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కూరపాటి సురేష్ బాబు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దక్షిణాది రాష్ట్రాలంటేనే కేంద్రం లోని బిజెపికి చిన్న చూపు అని, అందులోనూ వెనుకబడిన రాయలసీమను అభివృద్ధి చేస్తామని మాటల్లో చెబుతారు తప్ప నిధులు ఇచ్చిన పాపాన పోలేదని ప్రత్యేక రాయలసీమ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కూరపాటి సురేష్ బాబు విమర్శించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం రాయలసీమ పట్ల చూపుతున్న సవతి ప్రేమకు అనంతపురం జిల్లా ప్రస్తుతం సగం ఎడారిగా మారిపోయిందని, రాయలసీమ ప్రాంతానికి కృష్ణా నికర జలాలు అందించే రాజకీయ పార్టీకే రాయలసీమ ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాల కాలంగా రాయలసీమ నుండి ప్రాతినిధ్యం వహించి ముఖ్యమంత్రిగా పనిచేసిన వారు కూడా రాయలసీమ ప్రాంతానికి న్యాయం చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రతి ఏటా గోదావరి నీరు సముద్రం పాలవుతోందని, ఆ ప్రాంత వాసులకు ఆ నీటిని



నిలుపుకొని వినియోగించే పరిస్థితిపై ప్రభుత్వ పెద్దలు ఏనాడు ఆలోచన చేయడం లేదన్నారు. ఏ రాజకీయ పార్టీ అయితే రాయలసీమకు కృష్ణ నికర జలాలను అందిస్తుందో ఆ పార్టీకే మద్దతిస్తామని ఐక్య నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నీరు లేక సరైన పని లేక నిరుద్యోగులు వలస బాటలు పడుతూ పక్క రాష్ట్రాలలో పొట్టపోసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు అబ్దుల్ రఫీ, నరేష్, నాగరాజ రెడ్డి పాల్గొన్నారు.

## గుడిని పట్టించుకోని వారు నియోజకవర్గాన్ని ఉద్ధరిస్తారా

**- నీలకంఠేశ్వర స్వామికి కుంభాభిషేకం నిర్వహించడం నా పూర్వజన్మ సుకృతం - ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో 30 సంవత్సరాలు ఇంటి పక్కన ఉన్న శివయ్యని పట్టించుకోని బొజ్జల కుటుంబం శ్రీకాళహస్తి ప్రజలకు మంచి చేస్తారా అని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుంబాభిషేక కార్యక్రమంలో ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలం, ఊరందూర్ గ్రామంలో వెలసిన అన్నపూర్ణాదేవి సమేత శ్రీ నీలకంటేశ్వర స్వామి మహాకుంభాభిషేక మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎమ్మెల్యేకి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, బోర్డు సభ్యులు, ఊరందరు గ్రామస్తులు స్వాగతం పలికి కుంబాభిషేకం మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ఊరందరు గ్రామంలో వెలసిన శ్రీ అన్నపూర్ణాదేవి సమేత నీలకంటేశ్వర స్వామి మహాకుమాభిషేక మహోత్సవం నా చేతుల మీదగా జరగడం నా పూర్వజన్మ సుకృతం. 30 సంవత్సరాలు శ్రీకాళహస్యం పాలించిన తెలుగుదేశం బొజ్జల కుటుంబం వారి ఇంటి పక్కన ఉన్న దేవాలయానికి మహా కుంభాభిషేకం కూడా నిర్వహించకుండా దేవుళ్లను అవమానించారు. నేను పార్టీలను రాజకీయాల్లో పక్కన పెట్టి స్వామి వారు బాగుంటే ఊరు, గ్రామం బాగుంటుంది అని మహా కుంభాభిషేకం మా బోర్డ్ చైర్మన్ తో కలిసి ఘనంగా నిర్వహించాం. శివయ్య జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం ఉన్న మండపం గోడమీద చెట్లున్న కూడా దాన్ని కూడా తొలగించే పరిస్థితిలో బజ్జల కుటుంబం లేదు. ఆ మండపానికి కూడా త్వరలో పునర్జీవనం చేస్తాం. అలాగే స్వామివారి ప్రధమ భక్తుడు నందీశ్వరుడు విగ్రహం కూడా విరిగిపోయి ఉండడంతో నేడు నందీశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, ఆలయం లోపల సుబ్రమణ్య స్వామివారిని కూడా ప్రతిష్ఠించారు. అలాగే ఊరందరిలో వెలసిన ఎల్లమ్మ ఆలయానికి కూడా రూ.50 లక్షలతో ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారు. దేవుళ్లకు శక్తి అవసరం దానికి కుంభాభిషేకాలు చేస్తారు కానీ బొజ్జల కుటుంబం నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయ మహాకుంభాభిషేకాన్ని నిర్లక్ష్యం చేసి పాపాల బాటలు వెళ్తున్నారు. దేవుని మీద ఆలయాల మీద అబద్ధాలు చెబితే ఎవరికైనా పుట్టగతులు ఉండవు. బొజ్జల కుటుంబం దయచేసి దేవుడి మీద రాజకీయాలు చేయకండని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, బోర్డు సభ్యులు,భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, ముని చంద్ర రెడ్డి, హరిరెడ్డి, రంగయ్య, దిలీప్, నవీన్, సాయి, నేతాజీ, మురళి, శివ, భరత్, హరీష్, నీలకంఠారెడ్డి, చంద్రయ్య, పూర్ణ, కుషి రెడ్డి,గోపి తదితరులు పాల్గొన్నారు.


జనసేన పార్టీలో చేరుతున్న గ్రామాల ప్రజలు, రైతులు

## జనసేనలో చేరిన రైతులు

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ.పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి శ్రీకాళహస్తి మండలం, వాగవేడు పంచాయతీ వాగవేడు, వాగవేడు హరిజనవాడ నుండి 50 మంది రైతులు గురువారం జనసేనలో చేరారు, పార్టీలో చేరిన వారికి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణం నియోజకవర్గ కేంద్ర పార్టీ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అన్ని పార్టీలను చూసి విసిగిపోయి, జనసేన పార్టీ పైన, పవన్ కళ్యాణ్ పైన నమ్మకంతో రైతు సౌభాగ్యాన్ని కోరే పవన్ కళ్యాణ్ వల్ల రైతులకు న్యాయం జరుగుతుందని ఆశతో చేరుతున్నట్టు తెలిపారు. చనిపోయిన ప్రతి రైతుకి సొంత డబ్బులు దానం చేసే పవన్ కళ్యాణ్ అధికారంలోకి వేస్తే ప్రభుత్వం సొమ్ముతో రైతులను ఆదుకుంటారనే నమ్మకంతో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కావలి శివకుమార్, కార్యదర్శి ధనయ్య, పట్టణ ఇంఛార్జి తోట గణేష్, నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## హరితమ్మకు జోహార్లు

**- వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన వైద్యులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్ అయినా ఓ మహిళా అవయవాలను ఇతరులకు దానం చేసి, వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం కమ్మపల్లి (మా) గ్రామానికి చెందిన బోల్లేపల్లి మురళి సతీమణి హరిత (36) మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు ఆసుపత్రిలో చేరారు. వైద్యులు పరిశీలించి ఆమె బ్రెయిన్ డెడ్ కు గురైనట్లు నిర్ధారించారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేసిన వైద్యులు వారిలో అవయవదానంపై విషయం గురించి తెలియజేశారు. కుటుంబ సభ్యులు అంగీకారంతో తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి, రుయా ఆసుపత్రి కి అవయవాలు దానానికి అంగీకరించారు. రుయా ఆసుపత్రి మాజీ వర్కింగ్ చైర్మన్ చిన్న బాబు ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల్ని ఒప్పించి రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ ని సంప్రదించి కంటి విభాగానికి కళ్లదానం చేశారు. ఈ సందర్భంగా రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు మాట్లాడుతూ గత రెండు రోజులు క్రితం ఇదే విధంగా ఒక ఒక యువకుడు చనిపోవడం జరిగింది, వారు కూడా కళ్ళు దానం చేశారు. ఇలాంటి అవయవదానం చేసే వారివల్ల పదిమందికి ప్రాణం పోసినట్లు అవుతుందని



ఆయన తెలిపారు. కళ్ళు, అవయవాల ధనానికి కుటుంబ ఒప్పించి సహకరించిన నీలకంఠ చౌదరికి ఆసుపత్రి వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ బ్యాంక్ టెక్నీషియన్ రమేష్, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

## సేవకుడిగా ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

**- చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ విజయానంద రెడ్డి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రజలకు పాలకుడిగా కాకుండా సేవకుడిగా ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు ఎంసీ విజయానంద రెడ్డి స్పష్టం చేశారు. గురువారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో జరిగిన ముస్లింల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయానంద రెడ్డి మాట్లాడుతూ చెన్నై, బెంగళూరు మెట్రోపాలిటన్ సిటీలకు దగ్గరగా ఉన్నా గత పాలకుల కారణంగా చిత్తూరు నియోజకవర్గం అభివృద్ధి చెందలేకపోయిందని ఆరోపించారు. తాను ఎమ్మెల్యే అయ్యాక ఆంధ్రప్రదేశ్‌లో చిత్తూరు నియోజకవర్గం, ఇతర నియోజకవర్గాలకు రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ తోడేళ్లన్నీ ఏకమవుతున్నాయని, అయితే సింహముల సింగిల్‌గా వచ్చే జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోవడం ఆ తోడేళ్ల తరం కాదన్నారు. చిత్తూరు నగరంలో యూనివర్సిటీ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో 30 వేల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఎన్నికలయిన వెంటనే వలస పక్షులు తమ పెట్టె, బేడా సర్దుకొని తిరిగి తమ ప్రాంతాలకు చేరుకుంటారని, అలాంటి వారిని నమ్మవద్దని సూచించారు. తాను కష్టాన్ని ఇష్టంగా చేసుకొని పనిచేస్తూ ఈ స్థాయికి చేరుకున్నానని, మీరు సైతం అదే పందాలో నడిస్తే తప్పక అభివృద్ధి సాధిస్తారని సూచించారు. అనంతరం టిడిపికి చెందిన పలువురు ముస్లింలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైకాపా ముస్లిం మైనారిటీ విభాగం నాయకులు సుకూర్ బాషా, కార్పొరేటర్ సయ్యద్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ విజయానంద రెడ్డి



## త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీపై అవగాహన

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీలో త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీ"పై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. రాజంపేటలోని అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.వెంకటేష్ ఎం. ఫార్మసీ విద్యార్థులకు నవీన త్రిడి ప్రింటింగ్ నైపుణ్యాలను అందించడానికి ఈ ఉపన్యాసం నిర్వహించబడిందని నిర్వాహకులు తెలిపారు. స్పీకర్ మాట్లాడుతూ త్రిడి ప్రింటింగ్, ఫార్మాస్యూటికల్స్ క్లినికల్ ఫార్మసీ ప్రాక్టీస్‌లో ఒక గొప్ప మార్పుకు కారణమవుతుందని, ప్రతి వ్యక్తికి వ్యక్తిగతీకరించబడిన ఔషధ ఉత్పత్తులను అందించవచ్చని నొక్కిచెప్పారు. అందువలన రోగులకు, ఫర్మాసిస్ట్ లకు ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు ఈ విధానం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. సుమారు 70 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారన్నారు . ప్రొ. బి. శైలజ, హెచ్‌ఓడి, ఐపిటిబీ ప్రొఫెసర్ ఎం. విద్యావతి, కో-ఆర్డినేటర్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంబీ డా. డి. సుజాత హాజరై, వి. వెంకటేష్ ప్రసంగం ప్రదర్శనను అభినందించారు.

## వైసీపీకే మైనార్టీల మద్దతు ఉంది - ఎమ్మెల్సీ భరత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ పార్టీకి మొదటి మైనార్టీలు మద్దతుగా ఉన్నారని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించిన మైనార్టీ మండల కమిటీలను గురువారం ఎమ్మెల్సీ భరత్ ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీలు వైసీపీకి అండగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేస్తామన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి మైనారిటీ కృషి చేస్తుంది. కుప్పం మునిసిపాలిటీ అధ్యక్షులుగా అలి,కుప్పం నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగురవేయాలనీ పిలుపునిచ్చారు. మైనారిటీలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. మైనారిటీలకు ఆపద వస్తే ముందు ఉంటానన్నారు. నమ్ముకున్న ఉన్న వారిని విడిచి పెట్టని వారు మైనారిటీలని అన్నారు. జరగబోయే యుద్ధంలో మనం గెలువబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వలంటీర్లకు అవార్డుల ప్రదానం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** మండలం పనిచేస్తున్న వలంటీర్లకు అవార్డుల ప్రధానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారా యణస్వామి చేతులమీదుగా శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో కార్యక్రమం నిర్వహిస్తారని ఎంపీడీవో శ్రీధర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ సచివాలయ వలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డుల ప్రదానం వలంటీర్లకు వందనంశకావున అందరు వలంటీర్లకు సదరు అవార్డుల ప్రదానం కార్యక్రమానికి తప్పని సరిగా హాజరు కావలసినదిగా కోరడమైనది. ఉత్తమ సచివాలయ వలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డుల ప్రదానం కార్యక్రమానికి మండల అధ్యక్షులు వారు, జడ్పిటిసి మెంబర్, అందరు గౌరవ సర్పంచులు, గౌరవ ఎంపీటీసీ మెంబర్లు, గౌరవ ప్రజా ప్రతినిధులు తప్పక వీలు కల్పించుకొని హాజరు కావలసినదిగా కోరారు.

# రాష్ట్ర భవిష్యత్తు యువతతోనే సాధ్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సూచనల మేరకు శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం ఏపీ-వారియర్స్ నియోజకవర్గ టీమ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విద్యార్థి, యువత అందరూ ఓట్లు నమోదు చేసుకోవాలని అని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు. విద్యార్థులు యువత రాష్ట్రంలో ఎవరైనా ఓటు నమోదు చేసుకోకుంటే ఈ నెల 15 వ తేదీలోపు చేసుకోవాలని తెలియజేసారు. అలాగే ఇప్పుడు ఉన్న ప్రతి కొత్తఓటరు మన రాష్ట్రంలో జరుగుతున్న విపత్కర పరిస్థుల నుండి బయటపడే దానికి సిబిఎన్‌ఓటు వేయాలని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభిరుద్ధి పదంలో నడిపించాలి అని అహర్నిశలు శ్రమించే వ్యక్తి అని అన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి కూటమిలో భాగంగా గెలిచాక 20 లక్షల ఉద్యోగాలు రూపకల్పనకు సిద్ధం చేసారని అన్నారు. అలాగే యువగళం నిధి కింద ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3000లు ఇచ్చే దానికి నారా లోకేష్ నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు ఇలాంటి ఎన్నో అభిరుద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పన చేసారని అన్నారు. కనుక ప్రతి ఒక్క ఓటరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి మన శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డిని, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడుని గెలిపించాలని విన్నవించారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు అక్షింతల కృష్ణ యాదవ్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కె.వి ప్రతాప్ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గాలి కృష్ణవేణి, శ్రీకాళహస్తి నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోబాకు లక్ష్మణ్, ఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాలవాయి హేమంత్, తెలుగు యువత నాగరాజు, తొట్టంబేడు మండలం యువత అధ్యక్షుడు పవన్ నాయుడు, యువత పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.




తెలుగుదేశం పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న ప్రముఖులు

# 17న స్టాటిస్టికల్ డేటా సైన్స్ భవనం ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్తును అందించాలని దృడ సంకల్పంతో ఈనెల 17న శనివారం విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసే ఇండియన్ సొసైటీ ఫర్ ప్రోబబిలిటి అండ్ స్టాటిస్టిక్స్ డేటా సైన్స్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు ఇండియన్ సొసైటీ ఫర్ ప్రోబబిలిటి అండ్ స్టాటిస్టిక్స్ గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ పి.రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్టాటిస్టిక్స్ విభాగం ద్వారా ఉత్తీర్ణులైన విద్యార్థులు నేడు దేశంలోని అత్యున్నత స్థానాల్లో ఉంటూ స్టాటిస్టిక్స్ ప్రాధాన్యతను ఉన్నత విద్యా స్థానాల్లో బోధిస్తున్నారన్నారు. టిటిడిలో భక్తులకు సుదర్శనం టోకెన్లు, మూడు లైన్ల ప్రతిపాదన అమలు వంటివి ఇండియన్ సొసైటీ ఫర్ ప్రోబబిలిటి అండ్ స్టాటిస్టిక్స్ ద్వారానే జరిగాయని గుర్తు చేశారు. స్టాటస్టిక్స్ ప్రాముఖ్యతను తెలుపుతూ 17న " స్టోకాస్టిక్ మోడల్స్ ఇన్ డేటా సైన్స్ " కార్యాసాలను నిర్వహించనున్నామన్నారు. ఇండియన్ సొసైటీ ఫర్ ప్రోబబిలిటి అండ్ స్టాటిస్టిక్స్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ జి.శంకర్ నారాయణన్ ద్వారా వేలాదిమంది స్టాటిస్టిసియన్స్‌గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న విద్యా కేంద్రాల్లో ఉత్తమ బోధన అందిస్తున్నారన్నారు. కాలానుగుణంగా వస్తున్న విద్య మార్పుల్లో డేటా సైన్స్ అనివార్యమైన పరిస్థితుల్లో నూతన అప్లికేషన్స్ ను నేర్పించాలని తలంపుతో ఈ సెంటర్ ను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ భవనం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా నేషనల్ చీఫ్ స్టేటిస్టిసియన్ జిపి.సమంత హాజరై ప్రారంభిస్తారన్నారు. అలాగే ఈ కార్యక్రమనికి తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్.సత్యనారాయణ, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కాలిఫోర్నియా రాష్ట్రం నుండి ప్రొఫెసర్ భారీ సి ఆర్నాల్డ్, ఐఎస్‌పిఎస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎస్ సి. మాలిక్, యూఎస్‌ఏ ఫ్లోరిడా రాష్ట్రం నుండి ప్రొఫెసర్ జె.సేతురామన్, పద్మావతి మహిళా వర్సిటీ రిజిస్ట్రర్ ప్రొఫెసర్ ఎన్.రజనీ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ ద్వారా పీజీ డిప్లమా, ఎమ్మెస్సీ, బీటెక్ విద్యార్థులకు, ఈ కోర్సులను పూర్తి చేసిన వారికి కూడా పైథాన్ ప్రోగ్రామింగ్, డేటా సైన్స్ కోర్సులను అందుబాటులో ఉంచామన్నారు. ఔత్సాహిక విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు.



# గృహోపకరణ వస్తువుల తయారీపై మహిళలకు శిక్షణ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎంఆర్ పల్లి లోని డిఆర్‌డిఏ మీటింగ్ హాల్ నందు రూరల్ యాక్షన్స్ స్వచ్ఛంద సంస్థ కేంద్ర ప్రభుత్వ కాయిర్ బోర్డు (కొబ్బరిపీచు తయారీ) రాజమండ్రివారి సంయుక్త ఆధ్వర్యంలో" కొబ్బరి పీచుతో డోర్ మాట్స్, దారాలు అల్లిక, బొమ్మల తయారీ, ఇతర గృహోపకరణాలు-మహిళల ద్వారా తయారీ "శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు రూరల్ యాక్సిడెంట్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి పి చిట్టిబాబు తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఏడి జ్యోతి హాజరై మాట్లాడుతూ మహిళల కోసం వినూత్నంగా ప్రవేశపెట్టినటువంటి పర్యావరణహిత సంరక్షణకు మహిళలకు కొబ్బరి పీచుల ద్వారా ఎలాంటి గృహపకరణాల వస్తువులు తయారు చేయవచ్చు తద్వారా మహిళల యొక్క కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావడానికి కాయర్ బోర్డ్ వారు తీసుకొచ్చినటువంటి ఇలాంటి వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంచే కార్యక్రమం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని పెరుగుతుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. అలాగే ప్రస్తుతం కలుషితమైతున్న వాతావరణంలో సమతుల్యమైన మార్పులు తీసుకురావడానికి కొబ్బరి పీచుతో దారాలు, డోర్ మాట్స్, ఎరువులుగా, గృహోపకరణాలుగా తయారైనతో సమాజానికి ఎంత మేలు చేసినటువంటి మహిళలుగా ఇతరులకు ఆదర్శంగా ఉంటారని ఆమె తెలియజేశారు. మరో ముఖ్య అతిథి కేరళ హెడ్ ఆఫీస్ నుంచి విచ్చేసిన డాక్టర్ ఎస్ రాధాకృష్ణ, సోమేసే వెస్టన్ మాట్లాడుతూ కాయలు బోర్డు యొక్క స్కీమ్స్ రకాలను, శిక్షణా కార్యక్రమాలను, మరో ఇతర బ్యాంకులకు లింక్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మహిళా సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు జిల్లా పరిశ్రమల శాఖ డిడి మురళి, స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ లోకనాథం, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ జి వెంకట్ రామ్, ట్రైన్ ఇస్ సత్య, సోనీ, వేణి, వసుంధర రూరల్ యాక్షన్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పద్మావతి, సురేష్, మంగాదేవి పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులకు అమర్నాథ్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు లక్ష్మీపతి, సుధాకర్ రెడ్డి, మార్ కొండయ్య రెడ్డి, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల నుండి ప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ భవన నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేయాలి

**- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** మున్సిపల్ భవన నిర్మాణాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పరిశీలించారు. సుమారు ఐదు కోట్ల రూపాయలతో మున్సిపల్ భవన నిర్మాణ పనులు జరుగుతుండగా త్వరితగతిన భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని చైర్మన్ పేర్కొన్నారు. సీఎం జగన్ ప్రత్యేకత కుప్ప మున్సిపాలిటీ అభివృద్ధికి 66 కోట్ల రూపాయలను మంజూరు చేయడంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్, మొదటి వైస్ చైర్మన్ మునుస్వామి 14వ వార్డు దొమ్మర వీధికి చెందిన వైఎస్ఆర్సిపి అభిమాని సీనియర్ నాయకుడు వాటర్ మెన్ భాస్కర్ తండ్రి వెంకటేష్ (ఛాన్‌భాషా) గురువారం హఠాన్మరణం చెందారు. ఇతనికి శ్రద్ధాంజలి తెలుపుతూ వీరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వైఎస్ఆర్సిపి తరఫున నాయకులు తెలియజేశారు. అదేవిధంగా ఇతని దహన సంస్కారాల కార్యక్రమానికి కుప్పం ఇంచార్జ్ చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ ఆదేశాల మేరకు 10 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసిన కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, కుప్పం మున్సిపల్ మొదటి వైస్ చైర్మన్ మునస్వామి 14 వ వార్డు, 15 వార్డు లో గల వివిధ హొదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొని సంతాపం తెలియజేశారు.

## కుప్పంలో రాజధాని సినిమా ప్రదర్శన నిపిలివేత

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శనను గురువారం కుప్పంలో రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. పట్టణంలోని ఎస్ఆర్ఎం థియేటర్లో రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శన మొదలైన గంట తర్వాత రెవెన్యూ అధికారులు సినిమాపై కోర్టులో స్టే ఉందంటూ నిలిపివేశారు. ఇదే థియేటర్లో యాత్ర2 సినిమాను విడుదల చేయగా దాన్ని నిలిపివేసి గురువారం రాజధాని ఫైల్స్ సినిమాను రిలీజ్ చేయగా రెవెన్యూ అధికారులు నిలిపివేశారు.

## జోరుగా టీడీపీ ఇంటింటి ప్రచారం

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గంలో తవ ణంపల్లె మండలం, ఎగువ తాడకర పంచాయతీ పరిధిలోని వెంకటాపురం, బాపినాయుడుపల్లె గ్రామాల్లో పూతలపట్టు టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచారంకు ప్రజల వద్ద నుండి అపూర్వ స్పందన లభించింది. ఇంటింటి ప్రచారంలో భాగంగా వెంకటాపురం గ్రా మంలో డాక్టర్ కలికిరి మురళిమోహన్ టిడిపి, జనసేన మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రతి గడప గడపకు తెలుగుదేశం పార్టీ అమలు చేయనున్న 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని డాక్టర్ కలికిరి మురళి మోహన్ ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షుడు దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి మధుకుమార్ యాదవ్, క్లస్టర్ ఇంఛార్జ్లు సునీల్ కుమార్ చౌదరి, మోహన్ నాయుడు, మండల మహిళ అధ్యక్షురాలు చిట్టెమ్మ, మాజీ జెడ్పిటీసిలు వెంకటేష్ చౌదరి, కోదండయ్య, మైనారిటీ జిల్లా కార్యదర్శి షబ్బీర్ భాషా, మండల అధికార ప్రతినిధి గాంధీ, సోషల్ మీడియా కో– ఆర్డినేటర్ శరవణా, రైతు కార్యదర్శి బాబు నాయుడు, జైపాల్, జనసేన అధ్యక్షుడు శివ, మాజీ మండల తెలుగు యువత అధ్యక్షుడు కిరణ్ చౌదరి, బూత్ ఇంఛార్జ్ గోవిందయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు తులసీ యాదవ్, మధన్, జ్యోతి, మురళి నాయుడు, శ్రీధర్ నాయుడు, అనిల్, గణపతిలతోపాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఐటి-జేఈఈలో అమరావతి విద్యార్థులు విజయ దుందుభి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి అమరావతి ఐఐటి–జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాల్లో అమరావతి అకాడమీ విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధించి విజయ కేతనం ఎగరవేశారని ఆ కళాశాల చైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తమ అకడమి విద్యార్థులు టి మనీదీప్ రెడ్డి 99.56 శాతం పర్సంట్, పరంధామన్ గోకుల్ 99.45, కే దర్శిని, గణపతి శెట్టి నిశ్చల 99.42 పి తేజేష్ 99.33 షేక్ హఫీఫా 99.31 చెరుకు కీర్తికేయన్ రెడ్డి 98.11 ఎల్ చందు 98.06 వంటి అత్యుత్తమ మార్కులతో పాటు 28 మందికి పైగా విద్యార్థులు 95 పర్సంట్ కి పైగా మార్కులు పొంది సత్తా చాటారని తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన అకాడమీ విద్యార్థులను ఆయనతో పాటు డైరెక్టర్ పార్థివ్ రెడ్డి అభినందించారు.

## ప్రతి పాఠశాలలో స్కౌట్, గైడ్ యూనిట్ ప్రారంభించాలి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తప్పనిసరిగా స్కౌట్, గైడ్ యూనిట్ ప్రారంభించాలని జిల్లా కమిషనర్ ఎంఎం రెడ్డి, కార్యదర్శి ఎం. జయరాం అన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చీఫ్ కమిషనర్, డిఈఓ వి. శేఖర్ ఆదేశాల మేరకు తిరుపతి స్కౌట్స్ జిల్లా ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలలో బిగినర్స్ కోర్స్ నందు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కమీషనర్ ఎం ఎం రెడ్డి, కార్యదర్శి జయరాం, ఎంఈఓ భువనేశ్వరి పాల్గొని ప్రసంగించారు. ఏర్పేడు, తొట్టంబేడు, శ్రీకాళహస్తి, బుచ్చినాయుడు కండ్రిగ, కేవీబీ.పురం, తడ మండలాలు నుండి విచ్చేసిన 230 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని శిక్షణ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ భువనేశ్వరి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో స్కౌట్, గైడ్ యూనిట్ ప్రారంభించేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలని, విద్యార్థులకు స్కౌట్, గైడ్ మొక్క ప్రాధాన్యత వివరించి, వారికి చక్కటి శిక్షణ ఇచ్చి, వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు తోడ్పాడాలని కోరారు. అనంతరం ఎం ఎం రెడ్డి, జయరాం స్కౌట్, ప్రతిజ్ఞ, నియమ, నిబంధనలు, ఏకరీతి దుస్తులు, స్కౌట్స్ ప్రార్థన, జెండా గీతాలతో పాటు, శాఖ ను ప్రారంభించడము, శాఖ నిర్వహణ, జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర, జిల్లా, స్థానిక కేంద్రాలతో అనుభందిత కావడం గురించి డిజిటైలైజేషన్ ద్వారా తెలియజేశారు. పాఠశాలలో స్వచ్ఛందగా స్కౌట్స్ సేవలు, పర్యావరణ కాలుష్యము, చెట్లు నాటుటతో పాటు వాటి సంరక్షిత గురించి వివరంగా తెలియ చెప్పారు. ఈ కార్ర్యమానికి ముఖ్య శిక్షకులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా హెడ్ క్వార్టర్ కమీషనర్ టి.రమేష్ బాబు, సహాయ కమిషనర్ పార్వతి, డిటిసి, సీ.సావిత్రి, జిల్లా సహాయ కార్యదర్శులు భాస్కరయ్య, విజయకుమార్, యువజన విభాగం చైర్మెన్ ఆజరుద్దీన్, విద్యాసాగర్, మహేంద్ర, ధనుష్, రాష్ట్ర సహాయ కార్యనిర్వహణ కమీషనర్ కోటేశ్వరరావు, ట్రైనింగ్ కౌన్సిలర్లు సుబ్రహ్మణ్యం, మురళి, హెడ్ మాస్టర్ శ్రీదేవి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్, మట్టి రవాణా, అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** బుధవారం అర్ధరాత్రి సమయంలో చిన్నపాండూరు సచివాలయ పరిధిలో అక్రమ విషయంపై స్థానిక తహ



శీల్దార్‌కు సమాచారం అందింది. దీనిపై స్పందించిన తహాశీల్దార్, శ్రీసిటీ పోలీస్లను సమాచారం అందించి, చర్యలు చేపట్టమని ఆదేశించారు. అక్రమ కట్టడాలు, గ్రావెల్, మట్టి రవాణా పై పలుమార్లు అధికారులు దృష్టికి వచ్చిన, అక్రమార్కులకు మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదన దానికి బుధవారం అర్ధరాత్రి సంఘటనే ఉదాహరణ. ఈ విషయం స్థానిక సోషల్ మీడియాలో హల్ చల్ చేసింది. దీనిపై వరదయ్యపాలెం తహసీల్దార్ ఉదయభారతిని వివరణ కోరగా తన దృష్టికి వచ్చిన వెంటనే పోలీస్‌లను పంపానని, ఇకపై ఇద్దరు విఆర్‌ఏలకు డ్యూటీ షెడ్యూల్ ఇస్తామన్నారు. శని, ఆదివారం శెలవు రోజుల్లో అక్రమ రవాణా ఎక్కువగా జరుగుతుందన్న విషయం తనకు ని,దాన్ని అడ్డుకోవడం కోసం స్థానిక విఆర్ఓ శని, ఆదివారం స్థానికంగా విధుల్లో ఉండేలా ఆదేశాలు జారీ చేస్తాము అన్నారు. స్థానిక శ్రీసిటీ పోలీస్ లను కూడా అప్రమత్తం చేస్తానని, జిల్లా అధికారులకు కూడా పరిస్థితిని తెలియజేస్తానని, తహసీల్దార్ ఉదయభారతి తెలిపారు.

## సంసిద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంసిద్ధ కార్యక్రమాన్ని మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీన విజయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పెనుమూరులోని కాంగ్రెస్ పార్టీ యువజన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహన్ మాట్లాడుతూ సంసిద్ధ కార్యక్రమానికి సంఘీభావంగా శనివారం పెనుమూరు క్రాస్ నుండి చిప్పార పల్లి గ్రామం వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీనిర్వహిస్తున్నామని కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి యువత, పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వాళ్ళు పిలుపునిచ్చారు. అదేవిధంగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నారాయణ స్వామికి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో వేస్తూ మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరిన్ని జరగాలంటే మన నియోజకవర్గానికి నారాయణ స్వామికి మద్దతు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. నారాయణ స్వామికి మద్దతుగా ప్రతి ఒక్కరు క్రమంలో పాల్గొని ఆదివారం జరగబోవు సంసిద్ధ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, కిరణ్ కుమార్, కేశవులు రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఉమాపతి, రవి, లక్ష్మీపతి, హరికృష్ణ తదితరులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీ విజయ్ కుమార్ రెడ్డి

# పురుషులలో ఉత్తముడు శ్రీవేంకటనాయకుడు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలోని పురాణ ఇతిహాస విభాగం ద్వారా పురుషోత్తముడు శ్రీవేంకటనాయకుడు అనే అంశంపై గురువారం రామారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో జాతీయ సదస్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంచీపురంలోని చంద్రశేఖరేంద్ర సరస్వతీ, విశ్వమహావిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్సార్ కృష్ణమూర్తి ప్రొ.కొంపెల్ల రామసూర్యనారాయణతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆరంభించారు. ఈ సంధ్భంగా చంద్రశేఖరేంద్ర సరస్వతీ విశ్వమహావిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ.జి.శ్రీనివాస్ మాట్లాడుతూ పురుషులలో ఉత్తముడు శ్రీవెంకటనాయకుడు అనే అంశం పైన పురాణాలలో వర్ణించినటువంటి విషయాలను చక్కటి ఉదాహరణలతో వివరించారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు అయినటువంటి శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యాన్ని విద్యార్థులకు ఉపదేశించారు.అలాగే సారస్వత అతిథులు మహా మహోపాధ్యాయ, రాష్ట్రపతి పురస్కార గ్రహీతలు ప్రొఫెసర్ కొంపెల్ల రామసూర్యనారాయణ విచ్చేసి, పురాణాలలో వేంకటేశ్వరుని గొప్పతనాన్ని ఏ విధంగా వర్ణించారు అనేటువంటి విషయాలను స్పష్టంగా తెలియజేశారు. తిరుపతిలోని కలియుగ ప్రత్యక్ష దైవమైన ఆ శ్రీనివాసుని మందిరం ఇక్కడ ఉండడం ఎంతో భాగ్యమని వివరించారు. అధ్యక్షులు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరంలో సంస్కృత శాస్త్రజ్ఞానానికి మూలంగా నిలుస్తున్నటువంటి ఈ సంస్కృత విశ్వవిద్యాలయంలో పురుషోత్తముడు శ్రీవెంకట నాయకుడు అనేటువంటి అంశాన్ని జాతీయ సదస్సు శీర్షికగా పెట్టి తద్వార పురాణ




శాస్త్రజ్ఞానాన్ని, విభిన్న శాస్త్రాలలని అంశాలను ఈ జాతీయ సదస్సు ద్వారా అందరికీ తెలియజేయాలనే సత్సంకల్పంతో ఈ అంశాన్ని ఇక్కడ పెట్టడం జరిగిందని వివరించారు. తిరుపతి నగరంలో ఉన్న శ్రీవేంకటేశ్వర నిలయం మహత్యాన్ని పురాణాలలో ఏ విధంగా వర్ణించారో అనే అంశాన్ని కూలంకషంగా చర్చించి, తద్వారా ఆధ్యాత్మిక శక్తిని, శాస్త్రీయ జ్ఞానాన్ని కూడా అధ్యాపకులకు విద్యార్థులకు అందించాలని, ఈ జాతీయ కార్యశాలను పురాణీతిహాస విభాగం ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సదస్సులో వివరించే అంశాలను తెలుసుకొని, ఆ కలియుగ ప్రత్యక్ష దైవా జ్ఞానాన్ని అందరూ ప్రత్యక్షంగా తెలుసుకోవాలన్నరు. అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ టి.వి.రాఘవాచార్యులు మాట్లాడుతూ శ్రీస్వామివారి మహత్వాన్ని పురాణాలలో చక్కగా వర్ణించారని, ఆయనే ఈ అఖిలాండ బ్రహ్మాండానికి నాయకుడని వివరించారు. అనంతరం సాహిత్య సంస్కృతి డీన్ ప్రొఫెసర్ సి.లలితా రాణి మాట్లాడుతూ పురాణాలలో శ్రీ వేంకటేశ్వరుని మహత్వాన్ని చాలా చక్కగా వర్ణించడం జరిగిందని, ఆ విషయాలను ఈ గోష్ఠి ద్వారా వివరించడం జరుగుతుందని తెలియజేశారు. తర్వాత ఆత్మీయ అతిథులు డాక్టర్ విభీషణ్ శర్మ, అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ తిరుమల తిరుపతి దేవస్థానం వారు పాల్గొని స్వామి వారి మహోన్నతమైనటువంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమానికి సంయోజకులుగా పురాణ ఇతిహాస విభాగం అధ్యక్షురాలు డాక్టర్ పరిమిత పండా వ్యవహరించి, ఈ సదస్సును చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం విభిన్న విభాగాల ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వలంటీర్లకు రూ.13. 63 కోట్ల నగదు పురస్కారాలు

## కలెక్టర్ సగిలి షణ్మోహన్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వ్యాప్తంగా గ్రామ వార్డు సచివాలయములలో విధులు నిర్వహిస్తున్న వలంటీర్లకు నాల్గవ సంవత్సరం సీఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డి నగదు ప్రోత్సాహకాలను ప్రకటించారని కలెక్టర్ సగిలి షణ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా యందు సేవా వజ్ర కింద 32 మందికి రూ.14.40 లక్షలు. సేవా రత్న కింద 182 మందికి రూ. 54.60 లక్షలు సేవా మిత్ర కింద 8629 మందికి 1 కోటి 29 లక్షలు మొత్తం 8843 మందికి గాను రూ.13 కోట్ల 63 లక్షలు రూపాయలను నేరుగా వాలంటీర్ల ఖాతాకు జమ చేయడం జరిగినది. సదరు నగదుతో పాటు ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం, పథకాలను అందజేస్తారన్నారు. సదరు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈ 15వ తేదీ నుండి 22వ తేదీ వరకు అన్ని మండల, మున్సిపాలిటీ స్థాయిలో అందరు ప్రజా ప్రతినిధుల సమక్షంలో పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ సంవత్సరం నగదు ప్రోత్సాహకాలను సేవా వజ్రకు రూ. 30 వేల నుండి రూ. 45 వేలు, సేవా రత్నకు రూ.20 వేల నుండి రూ.30 వేలు, సేవా మిత్రకు రూ.10 వేల నుండి రూ.15 వేల వరకు పెంచారన్నారు. నవరత్నాలు పథకాలను అర్హులైన లబ్దిదారు లకు అందించడంలో వీరు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నవరత్నాలు పథకాల లబ్దిదారులకు అవగాహన కల్పించుటలో విశేష కృషి చేసిన వలంటీర్లకు మండల స్థాయి, మున్సిపాలిటీ ఒక్కరికి రూ. 15,000 నియోజకవర్గం స్థాయిలో ఒక్కరికి రూ.20,000 జిల్లా స్థాయిలో ఒక్కరికి రూ.25,000లు నగదు ప్రోత్సాహాలను కూడా అందజేస్తారన్నారు.

# సంగీతాభ్యాసనలో టెక్నాలజీ పాత్ర కీలకం

**- రసరిషి అధ్యయన కేంద్రం ప్రొఫెసర్ డా. నందకుమార్**
**- రెండో రోజుకు చేరిన దక్షిణ భారత సంగీత, నృత్యోత్సవం**

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** సంగీతాభ్యాసనలో టెక్నాలజీ పాత్ర ఎంతో కీలకంగా మారిందని, విద్యార్థులు దాన్ని అందిపుచ్చుకుని సాధన చేయాలని కర్ణాటకలోని రసరిషి అధ్యయన కేంద్రం ప్రొఫెసర్ డా. నందకుమార్ సూచించారు. శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాల ఆధ్వర్యంలో తిరుపతి మహతి కళామందిరంలో కళావైభవం పేరిట నిర్వహిస్తున్న దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం గురువారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా "సంగీత విద్యలో టెక్నాలజీ పాత్ర" అనే అంశంపై రసరిషి అధ్యయన కేంద్రం ప్రొఫెసర్ డా. నందకుమార్ అధ్యక్షతన బృంద చర్చ నిర్వహించారు. ఇందులో హైదరాబాద్ తెలుగు యూనివర్సిటీకి చెందిన డా. రాధ సారంగపాణి మాట్లాడుతూ సంగీత అధ్యయనంలో టెక్నాలజీ ఆవశ్యకత గురించి వివరించారు. చెన్నైలోని మద్రాస్ యూనివర్సిటీకి చెందిన డా. రాజశ్రీ రామకృష్ణ మాట్లాడుతూ టెక్నాలజీ ఉపయోగాలు, లోటుపాట్ల గురించి తెలియజేశారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయానికి చెందిన డా. శైలేశ్వరి మాట్లాడుతూ సంగీత విద్యను అభ్యసించడంలో వివిధ సాంకేతిక పద్ధతులు ఎలా ఉపయోగపడుతున్నాయో సోదాహరణంగా వివరించారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన డా. వైజర్సు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వయంప్రభ ప్రాజెక్టు సంగీత విద్యను అభ్యసించడానికి ఏ విధంగా తోడ్పడుతుందో వివరించారు.




ఈ సందర్భంగా చెన్నై డా.జె.జయలలిత మ్యూజిక్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు నాదస్వరం, వీణ, వయొలిన్, మృదంగం, కంజీరా వాద్యాలతో పంచ వాద్య సంగీతాన్ని లయబద్ధంగా ప్రదర్శించారు. శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల మృదంగ విభాగాధిపతి ఎం.సుధాకర్ శిష్య బృందం లయవిన్యాసాన్ని వీనుల విందుగా ప్రదర్శించారు. కళాశాల గాత్ర విభాగాధిపతి డా.శబరిగిరీష్ శిష్యులైన సాయిశివశ్రవణ్ బృందం ప్రదర్శించిన గాత్ర కచేరీ ఎంతగానో ఆకట్టుకుంది. కళాశాల గాత్ర అధ్యపకురాలు డా.కొల్లూరి వందన శిష్య బృందం గాత్ర సంగీత కార్యక్రమం ప్రేక్షకులను మైమరపింపచేసింది. ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాల విశ్రాంత, ప్రస్తుత ఉపాధ్యాయులను సన్మానించారు. వీరిలో శ్రీ వి.సత్యనారాయణ, జి.లక్ష్మయ్య, పి.సుబ్రహ్మణ్యం, పి.గోవిందశెట్టి, మునిరత్నం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ముఖ్య గణాంకాధికారి, కళాశాల ప్రత్యేకాధికారి శేషశైలేంద్ర, డీఈవో డా. భాస్కర్ రెడ్డి, ఫెడరల్ బ్యాంకు డెప్యూటీ వైస్ ప్రెసిడెంట్ స్వాతిప్రియ, చీఫ్ మేనేజర్ విజయభాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉమా ముద్దుబాల, సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా రథసప్తమి వేడుకలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల సమీపాన దొనబండ పైన వెలసి ఉన్న అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి రథసప్తమి వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది. కాగా నేడు శుక్రవారం ఉదయం 8 గంటలకు స్వామి వారికి పంచామృతాభిషేకం, అర్చన, మహా మంగళ హారతి, మద్యాహ్నం 3 గంటలకు ఉట్లోత్సవం, సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అన్నదాన కార్యక్రమం ఉంటుంది. రాత్రి 9 గంటల పైన స్వామివారి రథోత్సవ ఊరేగింపు అంగరంగ వైభవంగా, భాజా భజంత్రీలతో స్వామివారు వృషభ వాహనంపై ఊరేగుతాడని, శనివారం ఉదయం 9 గంటలకు దోపోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి చారాల గ్రామానికి చెందిన వారు ఎక్కడ ఉన్ననూ ఖచ్చితంగా ఈ రథసప్తమి వేడుకలకు విచ్చేసి తమ మొక్కులు తీర్చుకొనుట ఆనాటి నుండి ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమాలు జరిగే మూడు రోజులు గ్రామం అంతా బంధువులతో కళకళలాడుతుంది. ఈ ఉట్లోత్సవాన్ని తిలకించడానికి ఆంధ్ర నుండే కాకుండా అటు కర్ణాటక,ఇటు తమిళనాడు నుండి భక్తులు అశేషంగా తరలివస్తారు.

# సూపర్ స్పెషాలిటీ విభాగాలకు వైద్యులు నియామకం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వి వైద్య కళాశాల సూపర్ స్పెషాలిటీ విభాగాలకు కొత్తగా అసిస్టెంట్ ప్రొఫెసర్లను ప్రొఫెసర్లను రాష్ట్ర ప్రభుత్వం గురువారం నియమించింది. ఈ సందర్భంగా ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ పేద రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి వైద్యరంగంలో రాష్ట్ర ప్రభుత్వం పెను మార్పులు తీసుకొచ్చిందన్నారు. ఇందులో భాగంగా రుయా ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించెందుకు మెడికల్ ఆంకాలజీలో 01 అసిస్టెంట్ ప్రొఫెసర్, సర్జికల్ ఆంకాలజీ: 01 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నెఫ్రాలజీ : 02 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, యూరాలజీ : 02 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, న్యూరో సర్జరీ: 02 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, న్యూరాలజీ:02 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, కార్డియాలజీ :01 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్లాస్టిక్ సర్జరీ :01 ప్రొఫెసర్, 02, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్రిడియాట్రిక్ సర్జరీ 02 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, కార్డియోథోరాసిక్ సర్జన్ విభాగంలో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ నియమించినట్లు వెల్లడించారు. కొత్త సూపర్ స్పెషాలిటీ వైద్యులు నియామకం ద్వారా పేద రోగులకు మెరుగైన వైద్యం అందించవచ్చునని తెలిపారు.



మైనారిటీ కుటుంబానికి సిపాయి భరోసాందిస్తున్న ఎమ్మెల్సీ

## చాన్ బాషా కుటుంబానికి సిపాయి భరోసా

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** పట్టణం పూసలవీధిలో ముస్లిం కుటుంబానికి చెందిన షేక్ చాన్ బాషా కొద్ది రోజుల క్రితం మృతి చెందారు.వారి కుటుంబాన్ని కుటుంబాన్ని రష్ హాస్పిటల్ అధినేత, ఎమ్మెల్సీ డా.సిపాయి సుబ్రహ్మణ్యం గురువారం పరామర్శించి సిపాయి భరోసా కింద 40 నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో పివిఆర్ గ్రూప్ డైరెక్టర్ జనార్ధన్ రావు పవర్, వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, రత్నం రెడ్డి, షేక్ పఠాన్ పరిధ్ , కంటా ఉదయ్, డాక్టర్ బాబు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యాత్ర 2 సినిమాను ఆదరించండి
### - చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**చంద్రగిరి మేజర్ న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసిన అభివృద్ధి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతో పడిన కష్టాలు, అనంతరం ఆయన సీఎం గా చేసిన అభివృద్ధి విశిదంగా చూపించిన యాత్ర 2 సినిమాను ప్రతి ఒక్కరు ఆదరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. చంద్రగిరి ఎస్వీ సినిమా థియేటర్లో కార్యకర్తలతో కలిసి ఆయన యాత్ర 2 సినిమాలో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్ర 2 సినిమా చూస్తే కళ్ళని నీళ్లు వస్తున్నాయని, వైయస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదం, అనంతరం వైఎస్ పడిన కష్టాలను చూస్తుంటే కన్నీళ్లు ఆగకుండా వస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సినిమాను చూడాలని, నిజాలు తెలుసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, సర్పంచ్ రూప రామమూర్తి, ఎంపీటీసీ సభ్యులు దెయ్యాల మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, రాజులు గారి సుజాత, మాజీ ఎంపీపీ కొత్తపాటి వేణుగోపాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, పసల నాగరాజు, నాయకులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, బాహర్, హరి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం
## నూతన ఈవో నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి నూతన ఈవో గా నాగేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ఆయనకు స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శనం చేయించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం వేద పండితులు పాల్గొన్నారు, ఫోటో రైట్ అప్ ఈవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న నాగేశ్వరరావు



## రూ.10 కోట్లతో శ్రీ మూలస్థానమ్మ ఆలయం పునర్మాణ పనులు

**- ఆలయ ముఖ మండపానికి ప్రహరీ గోడకి శంకుస్థాపన**
**- పాల్గొన్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**

**చంద్రగిరి మేజర్ న్యూస్:** చంద్రగిరి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు పది కోట్ల రూపాయలతో జరుగుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. ఆలయ ఆవరణములో ఒక కోటి 50 లక్షల రూపాయలతో ఆలయ ముఖ మండపానికి, ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి మూలస్థానమ్మ ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈవో రామకృష్ణారెడ్డి, పలువురు ట్రస్ట్ బోర్డు సభ్యుల ఆధ్వర్యంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి పునర్నిర్మాణ పనుల్లో తాను భాగస్వామ్యం అయినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఒకటిన్నర కోటి రూపాయలతో ఆలయ ముఖ మండపం, ప్రహరీ గోడ అత్యధునిక వసతులతో త్వరలోనే నిర్మిస్తామని ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆలయ నిర్మాణాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని, టిటిడి, ప్రభుత్వ నిధులతో కొత్త హంగులతో నిర్మిస్తున్నారన్నారు. పాలక మండల సభ్యులు సైతం దీనికి సహకరించడం హర్షనీయమన్నారు. అనంతరం శ్రీమూలస్థాన ఎల్లమ్మను ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పుర ప్రజలతో, ఆలయ కమిటీ తో ఏర్పాటు చేసిన సమావేశంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ప్రసంగించారు. ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, సర్పంచ్ రూప రామ్మూర్తి, ఎంపీటీసీ సభ్యులు దెయ్యాల మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, రాజులు గారి సుజాత, మాజీ సర్పంచ్ ముని రామిరెడ్డి, మాజీ ఎంపీపీ కొత్తపాటి వేణుగోపాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, పసల నాగరాజు, నాయకులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, బాహర్, హరి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్షత్రియ భవనం నిర్మాణానికి భూమి పూజ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో క్షత్రియులందరికీ ఆతిథ్యం తో పాటు వసతి కల్పించడానికి క్షత్రియ భవనం నిర్మాణం చేపడుతున్నట్లు మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు వెల్లడించారు. సుమారు 10 కోట్ల రూపాయలతో రాష్ట్రీయ క్షత్రియ సమితి ఆధ్వర్యంలో తూకివాకం వద్ద వేదమంత్రోచ్చారణ నడుమ పూజా నిర్వహించి క్షత్రియ భవన నిర్మాణానికి భూమి పూజ క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ క్షత్రియులు సేవాగుణ తత్పరులని, ఎంతో ఉదాసీనంగా దానధర్మాలు చేసిన క్షత్రియులు అందరూ నేడు ఐక్యంగా ఉంటూ తిరుపతికి వచ్చే క్షత్రియ బాంధవులకు తగిన ఆతిథ్యం లభించడానికి క్షత్రియ భవనం ఎంతో ఉపకరిస్తుందన్నారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి వెంకట శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్షత్రియులను బీసీలుగా గుర్తించాలని సీఎం జగన్ కు వినతి ఇవ్వనున్నమన్నారు. ఇప్పటికే సీఎం జగన్ క్షత్రియులకు బీసీ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. సమితి గౌరవ అధ్యక్షులు సూరప్ప శివరామరాజు, అధ్యక్షులు బలరామరాజులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్షత్రియులందరూ ఐక్యంగా ఉండి క్షత్రియుల అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. క్షత్రియ భవనానికి విరివిగా విరాళాలు అందించి తమ దాతృత్వాన్ని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త మనోహర్ రాజు, సుబ్రమణ్యంరాజు, రుద్రరాజు శ్రీదేవి, నాగేశ్వరరావు, సిద్ధార్థ కాలేజ్ అధినేత అశోక్ రాజు పాల్గొన్నారు.



## ముస్లింలందరూ ఓటు నమోదు చేసుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఓటు హక్కు అర్హత కలిగిన తిరుపతి ప్రాంతంలోని ముస్లింలు అందరూ తమ ఓటును నమోదు. చేసుకోవాలని ముస్లిం జేఏసీ నేతలు కేఎస్. ముర్తూజా పిలుపునిచ్చారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల తిరుపతిలోని మసీదు. ప్రాంతాలలో తాము చేపట్టిన పర్యటనలో ఓటు హక్కు అర్హత ఉన్న చాలా మంది ఇంకా ఓటు నమోదు. చేసుకోలేదని తెలిసిందన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు రానున్న నేపథ్యంలో తిరుపతి. ప్రాంతంలోని ముస్లింలు అందరూ తమ ఓటు నమోదు చేసుకోని వారు తమ ఓటును నమోదు చేసుకోవడంతో పాటు ఓటు ఉన్న వారు కూడా సరిచూసుకోవాలని కోరారు. ఓటర్ నమోదు సమయం ఇంకా ఉన్న నేపథ్యంలో 18 ఏళ్లు నిండిన మహిళలు, యువకులు ప్రతి ఒక్కరూ తమ ఓటును ఈ –సేవ కేంద్రాల్లో, ఫారం నెంబర్ –6 లేదా, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీ ముస్లిం నేతలు, వివిధ సంఘాల ముస్లిం నేతలు అబ్దుల్ మజీద్ పటేల్, ఎస్. ఇస్మాయిల్, రఫీ, ఎస్.జావిద్, హరుణ్ భాషా, జాఫర్భషా, అమీర్ బాషా, షాధిక్, షఫీ, షరీప్ పాల్గొన్నారు.



## దళితుల ఇంటి పట్టాల స్థలాలు కబ్జా

చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్: 1987 సంవసరం లో అప్పటి ఎమ్మెల్యే ఆర్ గాంధీ పూతలపట్టు మండలం అయ్యప్ప గారి పల్లె ఇంటి స్థలం లేని 28 మంది దళితులకు మూడు సెంట్లు భూమిని అదే గ్రామానికి చెందిన పూజారి దామోదరం వైకాపా కార్యకర్త దౌర్జన్యం చేస్తూ కబ్జాకు ప్రయత్నిస్తున్నారని బాధ్యతలు విలేకరులను ఆశ్రయించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధ్యతలు మాట్లాడుతూ ఇంటి స్థలం లేని తమకు 1 987 సంవత్సరంలో మూడు సెంట్లు 28 మందికి భూమిని కేటాయించారని అయితే ఇటీవల ఇల్లు కట్టుకోవడానికి ప్రయత్నిస్తే తమపై దామోదరం దౌర్జన్యం చేస్తూ అడ్డుకోబోయిన మహిళలపై అనుచితంగా ప్రవర్తించాడని వాపోయారు. బుధవారం రాత్రి కబ్జాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన మహిళలపై దాడి చేశాడని తెలిపారు. తమకు జరుగుతున్న అన్యాయం పై స్థానిక పోలీస్ స్టేషన్, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోలేదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కల్పించుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.




సమావేశంలో మాట్లాడుతున్న గ్రామ ప్రజలు